# శుభ ఫలాలు

**01.12.2005 నుండి**
**31.12.2005 వరకు**

### అశ్వని

ఇది 27 నక్షత్రాలలో మొదటిది. చూ. చే, చో, లా అనే అక్షరాలు పేరు మొదటిలో ఉన్నవారు అశ్వనీ నక్షత్ర జాతకులు కాగలరు. ఇది మేషరాశిలో ఉంటుంది. దేవగణానికి చెందిన పై నాలుగు అక్షరాలు వరుసగా నాలుగు పాదాలకు వర్తిస్తాయి. ఈ నక్షత్ర జాతకులు సాధారణంగా పరిపూర్ణ ఆయుర్దాయ వంతులు కాగలరు. ప్రేమపాత్రులు, ఉపకారస్తులు, స్నేహానికి ప్రాణమిచ్చే స్వభావం, ఆభరణాలు, అలంకారంపై మక్కువ ఎక్కువ. తెలివితేటలు అధికంగా ఉంటాయి. చపలత్వం, మంచిరూపం, నక్షత్రాధిపతి కేతువు, వైఢూర్యం ధరించాలి. జ్యోతిష, యోగశాస్త్రాలపై అభిరుచి. రచనలు, సాంకేతిక విద్యలో ప్రావీణ్యం ఉంటుంది.

## మేషరాశి

**( అశ్వని, భరణి, కృత్తిక 1 పా॥ )**

ఇంటి వాతావరణం, పరిస్థితులు చికాకు పరుస్తాయి. ఆర్థిక లావాదేవీలు కొంత నిరాశకలిగి స్తాయి. ఆస్తుల విషయంలో వివాదాలు నెలకొనే అవకాశాలున్నాయి. వృధాఖర్చులు, ఒప్పందాలలో జాప్యం. షేర్ల క్రయవిక్రయాలు నిరుత్సాహానికి గురిచేస్తాయి. కొత్త వ్యాపారాలు, సంస్థల ప్రారం భానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. పరిశ్రమ లకు అవసరమైన లైసెన్సులు కొంత ఆలస్యంగా రాగలవు. విదేశాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వివాహ ప్రయత్నాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగాలలో ప్రతికూల పరిస్థితులు, సభలు, సమావేశాలలో పాల్గొంటారు. కొన్ని సంఘటనలు ఆకట్టుకుంటాయి. ఆరోగ్యం మందగిస్తుంది. శ్రమ, వృధా ప్రయాస తప్ప వ్యవహారాలు ముందుకు సాగవు. మొదటి వారంలో దూర ప్రయాణాలు, చికాకులు, చివరి వారంలో తీర్థయాత్రలు, ఆస్తి, వస్తులాభాలు పొందుతారు.

## వృషభం

**(కృత్తిక 2,3,4 పా॥ రోహిణి, మృగశిర 1, 2 పా॥)**

మీరు చెప్పినదే వేదంగా నిలుస్తుంది. అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుగా ఉంటుంది. పనులు సాఫీగా పూర్తి చేస్తారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. కొత్త కార్యక్రమాలు చేపడతారు. అప్పులబాధలు తీరతాయి. నూతన ఉద్యోగ అవకాశాలు లభి స్తాయి. కోర్టు వ్యవహారాలలో కాస్త చికాకులు తప్పవు. వాహనాలు, వస్తువులు కొంటారు. ఇతరుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరణకు అనుమతులు లభిస్తాయి. వివాహ విషయాలలో తుది నిర్ణయాలు తీసుకుం టారు. కుటుంబ విషయాలలో కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ప్రతిభకు తగిన గుర్తింపు కష్టమే. స్థిరాస్తి వృద్ధి చేసుకుంటారు. ఒక ప్రకటన ఆకట్టుకుంటుంది. షేర్ల విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. రెండవవారంలో దైవ దర్శనాలు, శుభవార్తలు, చివరివారంలో ధనవ్యయం, చికాకులు.

## మిథునం

**(మృగశిర 3, 4 పా॥ ఆరుద్ర,పునర్వసు 1,2,3 పా॥)**

ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కుతారు. పెట్టుబడులు అందుకుంటారు. కుటుంబ విషయాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సాగిస్తారు. అప్రయత్న కార్యసిద్ధి, పాతమిత్రులను కలుసుకుంటారు. పనులు విజయవంతంగా పూర్తికాగలవు. వాగ్దానాలు నెరవేరుస్తారు. భూములు, భవనాలు కొనుగోలు చేస్తారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. వ్యాపారాలు, సంస్థల విషయంలో సంభాషణలు ఫలిస్తాయి. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పదవులు, హోదాలు లభించే సూచనలున్నాయి. పరిచయాలు పెరుగుతాయి. ఒక ముఖ్యమైన ఆహ్వానం అందుతుంది. అనుకున్నది సాధించేవరకు విశ్రమించరు. మిత్రులతో నెలకొన్న వివాదాలు పరిష్కారమవుతాయి. షేర్ల విక్రయాలు లాభిస్తాయి. మొదటివారంలో ఆకస్మిక ప్రయాణాలు, ధన వ్యయం. మూడవవారంలో విందు, వినోదాలు, సత్కాలక్షేపం.

## కర్కాటకం

**(పునర్వసు 4 పా॥, పుష్యమి, ఆశ్లేష)**

పనులలో ఆటంకాలు అధిగమిస్తారు. కొన్ని వ్యవహారాలలో చికాకులు తప్పవు. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. కుటుంబ సభ్యుల నుండి ఆశించిన విధంగా సహాయ సహకారాలు అందుతాయి. ప్రతిభ గుర్తింపు పొందుతారు. సన్మాన సత్కారాలు అందుకుం టారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. దూరప్రాంతాలనుండి శుభవర్తమానాలు రాగలవు, ఇంటి నిర్మాణాలు చేపడతారు. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. పెట్టుబడులకు తగిన సమయం. బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. పరిశోధనలు ఫలిస్తాయి. ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పదవులు, అవార్డులు పొందుతారు. షేర్ల విక్రయాలలో ఆశించిన విధంగా లాభాలు రాగలవు. అదనపు ఖర్చులు పెరుగుతాయి. రెండవ వారంలో ఆకస్మిక ప్రయాణాలు, ఆరోగ్య సమస్యలు, నాల్గవవారంలో విహారయాత్రలు, ధనలాభాలు ఉంటాయి.

## సింహం

**(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥)**

అనుకున్న పనులు నిదానంగా పూర్తికాగలవు. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విలువైన వస్తువులు సేకరిస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కాంట్రాక్టులు, ప్రాజెక్టు పనులు చేపడతారు. బంధు, మిత్రులతో సఖ్యత ఏర్పడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. విలాస జీవితం గడుపుతారు. ఆప్తులను కలుసుకుంటారు., ఉద్యోగ వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదుర్కొంటారు. ఇంటి నిర్మాణాలు చేపడతారు. దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. కొత్త మిత్రులు పరిచయమవుతారు. ఉపాధి అవకాశాలు లాభి స్తాయి. కొన్ని అనుకోని సంఘటనలు ఎదురవు తాయి. షేర్ల విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రెండవవారంలో శుభవార్తలు, వాహనసౌఖ్యం, మూడవవారంలో దైవదర్శనాలు, ధననష్టం.

## కన్య

**(ఉత్తర 2,3,4 పా॥హస్త,చిత్త 1,2 పా॥)**

ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ఆర్థికంగా పురోభివృద్ధి ఉంటుంది. మానసిక వత్తిడులు తొలగుతాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కొన్ని అవకాశాలు దగ్గరకు వస్తాయి. బంధు, మిత్రులను కలుసుకుని ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. స్థిరాస్తి వ్యవహారాలలో చికాకులు తొలగుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విదేశాల నుండి ఆహ్వానాలు అందుతాయి. వ్యక్తిగత సమస్యలు కొద్దిగా చికాకుపరుస్తాయి. శ్రమకు ఫలితం లభిస్తుంది. ఉద్యోగులకు కలిసివచ్చే కాలం.